# పత్రికా ప్రకటన

తేది.22.04.2018.

## స్నానాల గదిలో తగిలించిన బంగారపు గొలుసును దొంగిలించిన మహిళా నిందితురాలి అరెస్ట్

***ఆమె వద్ద నుండి సుమారు 31 గ్రాముల బంగారం స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు వివిధ రకాల నేరాలకు పాల్పడే నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది. 22. 04. 2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ వన్‌టౌన్, శివాలయం వీధిలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒక మహిళను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందిరాలు ఆమె ఉంటున్న ఇంటి ఉమ్మడి స్నానాల గదిలో తగిలించినటువంటి బంగారు గొలుసును దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడి కావడంతో ఆమెను అరెస్ట్ చేసి దొంగిలించిన 31 గ్రాముల బంగారపు గొలుసును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

## అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :

1) విజయవాడ, యనమలకుదురుకు చెందిన కారె ఉష (20)

విచారణలో... పై నిందితురాలు ఇంటిదగ్గర ఉంటుంది తన జల్సాగా జీవించాలని వాటిని తీర్చుకొను నిమితం తేలికగా డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో ఆమె ఉంటున్న ఇంటి ముందు ఉన్నటువంటి ఉమ్మడి స్నానాల గదిలో పక్క ఇంటి ఆమె తగిలించి మరిచి పోయిన బంగారపు గొలుసును ఎవరికి అనుమానం రాకుండా దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసువారికి పంపగా సిసిఎస్ పోలీసువారు తమదైన శైలిలో విచారించి దొంగిలించబడిన బంగారపు గొలుసును స్వాధీనం చేసుకొని నిందితురాలిని అరెస్టు చేయడం జరిగింది.

--xx--